# ఘనంగా బొడ్రాయి వేడుకలు



కీసరలో బొడ్రాయి వేడుకల్లో భాగంగా యాగశాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న గ్రామ పెద్దలు

కీసర, నవంబర్ 2 : కీసర మండల కేంద్రంలో బొడ్రాయి వేడుకలు వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. గురువారం కీసర మండల కేంద్రంలోని బొడ్రాయి ఏర్పాటు చేసే స్థలంలో వేదపండితులు వెంపటి ప్రభాకర్‌శర్మ, సాయికిరణ్‌శర్మ, సందీప్‌శర్మ ఆధ్వర్యంలో బొడ్రాయి వేడుకల్లో భాగంగా శాన్తిపాఠం, గోపూజ, గణపతిపూజ, పుణ్యాహవచనం, పంచగవ్యవిధి, అఖండ దీపారాధన, రుత్విక్ వరణం, యాగశాల ప్రవేశం పూజలు, అగ్ని ప్రతిష్ట హోమాదులు, ఇత్యాది కార్యక్రమాలను యాగశాల్లో ఘనంగా నిర్వహించారు. బొడ్రాయిని బ్యాండ్ మేళాలతో కీసర ప్రధాన కేంద్రంలో ఘనంగా ఊరేగింపు చేశారు. ప్రతిబస్తీలో భక్తులు, ప్రజలు అడుగడుగునా బొడ్రాయి ఊరేగింపు కార్యక్రమానికి స్వాగతం పలికి దర్శించుకున్నారు. ఈ ఊరేగింపు కార్యక్రమం భక్తులకు కనువిందు కలిగించేలా జరిగింది. అనంతరం ప్రదోషకాల పూజ, జలాధివాసం, రాజోపచార పూజ తీర్థప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కీసర సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేశ్, ఉప సర్పంచ్ తటాకం లక్ష్మణ్‌శర్మ, వైస్ ఎంపీపీ జలాల్‌పురం సత్తిరెడ్డి, కీసర ఎంపీటీసీ తటాకం నారాయణశర్మ, కీసరలోని వివిధ పార్టీల నేతలు, భక్తులు, ప్రజలు భారీ ఎత్తున్న పాల్గొన్నారు.

**నేటి పూజలు.. :** గురువారం ప్రారంభమైన ఈ వేడుకలు ఈనెల 5వ తేదీలో ముగియనున్నాయి. శుక్రవారం గురువందనం ప్రారంభ ఆవాహిత దేవత, నిత్యపూజ, చండీహోమం, రుద్రహోమం, మూలమంత్ర హోమం, మహన్నపన్నం, ధాన్యాధివాసం, తీర్థ ప్రసాద వితరణ, ప్రదోషకాలు ఫలపుష్ప శయ్యాధివాసం రాజోపచారులు, దీపారాధన సేవ, తీర్థ ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

# లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం



మురహార్‌పల్లిలో లక్ష్మీనర్సింహస్వామి కల్యాణోత్సవంలో భాగంగా ఊరేగింపు నిర్వహిస్తున్న గ్రామ పెద్దలు, భక్తులు

శామీర్‌పేట, నవంబర్ 2 : లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం కన్నులపండువగా జరిగింది. శామీర్‌పేట మండలం మురహార్‌పల్లి గ్రామంలోని నర్సగుట్ట(లక్ష్మీనారాయణస్వామి ఆలయం)లో గురువారం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య స్వామివారి కల్యాణం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. దీనిలో భాగంగా శావ ఊరేగింపు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అంతిరెడ్డి, సర్పంచ్ దార భాస్కర్, ఉప సర్పంచ్ జైపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ శామీర్‌పేట మండల యూత్ అధ్యక్షుడు బీ.నర్సింహారెడ్డి(బీఎన్ఆర్), కత్తి బాలయ్య, వారల బాల్‌రెడ్డి, అంజిరెడ్డి, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



పీర్జాదిగూడ, నవంబర్ 2: గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం.. బోడుప్పల్ కట్ట మైసమ్మ వైన్స్ సమీపంలో గురువారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం స్థానికులకు కన్పించడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. మృతుడికి సుమారు 55 ఏండ్ల వయస్సు ఉంటుందని, ఒంటిపై తెలుపు రంగు చెక్స్‌తో షర్టు, నీలిరంగు నెక్కర్ ధరించి ఉన్నాడని తెలిపారు. మృతదేహాన్ని గాంధీ దవాఖాన మార్చురీకి తరలించారు. వివరాలు తెలిసిన వారు ఎవరైనా ఉంటే మేడిపల్లి పోలీసులను సంప్రదించాలని కోరారు.

# ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

- మంత్రి మల్లారెడ్డి
- కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక



చిరు వ్యాపారిని కారు గుర్తుకు ఓటేయాలని కోరుతున్న చైర్మన్ చంద్రారెడ్డి, నాయకులు



కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులకు పార్టీ కండువాకప్పి ఆహ్వానిస్తున్న మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్/శామీర్‌పేట/మేడ్చల్ కలెక్టరేట్, ఘట్‌కేసర్ రూరల్/పీర్జాదిగూడ/జవహర్‌నగర్, నవంబర్ 2 : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని మంత్రి మల్లారెడ్డి అన్నారు. మూడుచింతలపల్లి మండలం కొల్తూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ విభాగం నాయకుడు దుర్గం రాంబాబు, సతీశ్, గణేశ్, ఎస్‌కే.సోహెల్, శేఖర్, కరుణాకర్, రమేశ్, ప్రసాద్, ప్రవీణ్, శివ బీఆర్ఎస్‌లో చేరగా.. మంత్రి మల్లారెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఆకర్శితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని పార్టీ శ్రేణులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్, నాయకులు దత్తుగౌడ్, శ్రీనివాస్, రవీందర్‌రావు, సాయిగౌడ్, సంతోష్ ఓంకార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి మల్లారెడ్డి గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం**

మేడ్చల్ : మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి చామకూర మల్లారెడ్డి గెలుపు కోసం మేడ్చల్ మున్సిపాలిటీలో గురువారం బీఆర్ఎస్‌కు చెందిన ప్రజాప్రతినిధులు, నేతలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహరెడ్డి, మంత్రి కోడలు శాలినిరెడ్డితో కలిసి వివిధ వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. వీధుల్లో పర్యటిస్తూ చిరు వ్యాపారులు, ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఓటర్లతో మాట్లాడుతూ.. నియోజకవర్గంలో మల్లారెడ్డి గెలుపుతో అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం యధావిధిగా కొనసాగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే మేడ్చల్ వైస్ చైర్మన్ చీర్ల రమేశ్, కౌన్సిలర్లు కొడె మహేశ్, జాకట దేవరాజ్, ఉమా నాగరాజు, నాయకులు ప్రచారం నిర్వహించారు.

**బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం**

పీర్జాదిగూడ : బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు సముచిత న్యాయం జరుగుతుందని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధి కాలనీల్లో గురువారం ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మ్యానిఫెస్టోను ఓటర్లకు అందజేశారు. 16వ డివిజన్‌లో కార్పొరేటర్ బండిరమ్య మంత్రి మల్లారెడ్డికి మద్దతుగా డివిజన్ పరిధిలోని కాలనీల్లో నాయకులు, వార్డు కమిటీ సభ్యులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వార్డు కమిటీ సభ్యులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

**నాగారంలో చైర్మన్ ప్రచారం**

మేడ్చల్ కలెక్టరేట్ : నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 5, 17 వార్డుల్లో చైర్మన్ చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్ గురువారం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మల్లారెడ్డి గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ మంత్రి మల్లారెడ్డి ఎన్నికైన తర్వాత మున్సిపాలిటీ అభివృద్ధి చెందిందన్నారు. సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను వివరించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీధర్, కౌన్సిలర్ సురేశ్, సురేశ్ పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం**


దమ్మాయిగూడ మున్సిపాలిటీలో ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని బీఆర్ఎస్ నేత చామకూర భద్రారెడ్డి గురువారం ప్రారంభించారు.కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ప్రణీత, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి హరిగౌడ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు రమేశ్ గౌడ్, రాములు, శ్రీధర్ గౌడ్, ఖాజామియా, నారాయణ రెడ్డి, భాస్కర్ గౌడ్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

**ప్రతిపక్ష పార్టీలకు వణుకు పుట్టించాలి..**

ఘట్‌కేసర్ రూరల్ : ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త సైనికుడిలా పని చేసి ప్రతిపక్ష పార్టీలకు వణుకు పుట్టించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ చామకూర భద్రారెడ్డి తెలిపారు. మండల పరిధి అవుషాపూర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రమేశ్, ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు భిక్షపతి గౌడ్, ఉప సర్పంచ్ అయిలయ్య యాదవ్, పంచాయతీ సభ్యులు వీరేశం, శ్రీనివాస్ గౌడ్, కుశలవరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌తోనే జవహర్‌నగర్ అభివృద్ధి**


జవహర్‌నగర్ : బీఆర్ఎస్ గెలిస్తేనే జవహర్‌నగర్ మరింత అభివృద్ధి చెందుతుందని పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్ అన్నారు. గురువారం కార్పొరేషన్‌లోని పలు కాలనీల్లో అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గొడుగు వేణు, నాయకులు మహేశ్, మాధవరెడ్డి, వెంకటేశ్, శ్రీలత, గున్న సంధ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న చామకూర భద్రారెడ్డి



అవుషాపూర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న భద్రారెడ్డి, నాయకులు, కార్యకర్తలు



మేడ్చల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపాలిటీ చైర్‌పర్సన్ దీపికానర్సింహా రెడ్డి, శాలిని రెడ్డి, కౌన్సిలర్ కొడె మహేశ్



పీర్జాదిగూడ 25వ డివిజన్‌లో ఓటర్లకు మ్యానిఫెస్టో నకలు అందజేస్తున్న కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్‌రెడ్డి, నాయకులు

# నల్సార్‌లో రెండ్రోజుల వర్క్‌షాప్ ప్రారంభం

శామీర్‌పేట, నవంబర్ 2 : స్వతంత్రం అనేది ఒక లక్ష్యమే అయితే స్వేచ్ఛగా జీవిచడం అనేది నిజజీవితంలో చేయాల్సిన ప్రయత్నం అని మహాత్మాగాంధీ మనవడు, వెస్ట్‌బెంగాల్ మాజీ గవర్నర్ గోపాలకృష్ణ గాంధీ అన్నారు. శామీర్‌పేటలోని నల్సార్ న్యాయ విశ్వ విద్యాలయంలో గురువారం నాలుగు రోజుల కోఆపరేటివ్ కేర్ అండ్ ఎనేబుల్ జస్టిస్ ఫర్ ఆల్(సహకారం సంతృప్తి సంరక్షణల ద్వారా అందరికీ న్యాయం అందజేయడం ఎలా)అనే అంశంపై వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన గాంధీ మాట్లాడుతూ.. సహకారం సంతృప్తి సంరక్షణల ద్వారా అందరికీ న్యాయం అనే విషయాలు దేశంలోని బౌద్ధంలోనూ, గ్రీక్ ఫిలాసఫీలోనూ, అశోకుడి పరిపానలో అనాధిగా వస్తున్నాయని, వాటిని ఏవిధంగా అవలంభించి అందించారని వివరించారు. వార్కిర్ యూనివర్సిటీ ప్రొఫెసర్–ఢిల్లీ యూనివర్సిటీలో ప్రొఫెసర్ ఉపేంద్ర బాక్సి, నల్సార్ వైస్ చాన్సలర్ శ్రీకృష్ణదేవరావు, అమితాదండా, ఎమరికన్, తదితరులు పాల్గొన్నారు.